# Official Spokesperson's response to media queries on allegations by Pakistan regarding Indian forces targeting a U.N. vehicle

December 20, 2020

## భారతీయ భద్రతా దళాలు యు.ఎన్. వాహనం లక్ష్యంగా కాల్పులు జరిపాయంటూ పాకిస్థాన్ చేసిన ఆరోపణలపై మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

డిసెంబర్ 20, 2020

**భారతీయ భద్రతా దళాలు ఐక్య రాజ్యసమితి (యు.ఎన్.) వాహనాన్ని లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపాయంటూ పాకిస్థాన్ చేసిన ఆరోపణలపై మీడియా ప్రశ్నలకు స్పందనగా, అధికార ప్రతినిధి శ్రీ అనురాగ్ శ్రీవాస్తవ ఈ విధంగా పేర్కొన్నారు:**

“భారతీయ భద్రతా దళాలు 18 డిసెంబర్ 2020న ఉద్దేశపూర్వకంగా యు.ఎన్. వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపాయంటూ పాకిస్థాన్ చేసిన ఆరోపణలకు సంబంధించి వివరంగా దర్యాప్తు చేపట్టాం, ఇందులో ఈ ఆరోపణలన్నీ తప్పుడు ధోరణితో కూడినవని, అవాస్తవాలని తేలింది. ఈ ప్రాంతంలో యు.ఎన్. మిలిటరీ పరిశీలకులు పర్యటిస్తున్నారన్న విషయంపై మా ఫార్వార్డ్ దళాలకు అవగాహన ఉంది, అందువల్ల పాకిస్థాన్ ఆరోపించినట్లుగా ఎలాంటి కాల్పులనూ జరపలేదు.

పాకిస్థాన్ తన నియంత్రణలో ఉన్న భూభాగంలో యు.ఎన్. సిబ్బంది భద్రత మరియు రక్షణకు భరోసానివ్వడంలో తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం కోసమే, భారత్‌పై పదేపదే ఇలాంటి నిరాధారమైన, కల్పిత ఆరోపణలను చేస్తోంది. దీనికి బదులు పాకిస్థాన్ తన లోపాలపై బాధ్యతాయుతంగా దర్యాప్తు చేయాలి. ఈ తప్పుడు కథనాలకు సంబంధించి భారత్ తన దర్యాప్తులో వెల్లడైన అంశాలు మరియు అభిప్రాయాలను పాకిస్థాన్ పక్షానికి తెలియజేసింది.”

**న్యూఢిల్లీ**
**డిసెంబర్ 20, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.